క్లుప్తంగా

వేగవంతంగా బూత్ కమిటీల ఏర్పాటు


అరకు ఎమ్మెల్యే, చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: నియోజకవర్గ పరిధిలో బూత్ స్థాయి కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పంచాయతీ పరిధిలో బూత్ స్థాయి కమిటీల ఏర్పాటుకు మండల పార్టీ అధ్యక్షులతో పాటు ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండల కన్వీనర్లు, ముఖ్యనాయకులు సమన్వయంతో కృషి చేసి ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా ప్రేమ్‌సాగర్


ఎంపీడీవోను అభినందిస్తున్న ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి

ఎటపాక: ఎటపాక మండలం ఇన్‌చార్జి ఎంపీడీవోగా ప్రేమ్‌సాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎటపాక ఎంపీడీఓగా పనిచేస్తున్న విఠల్‌పాల్ మెడికల్ సెలవులపై వెళ్లడంతో కూనవరం ఎంపీడీఓగా పనిచేస్తున్న ప్రేమ్‌సాగర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా గుండాల ఎంపీటీసీ సభ్యుడు గొంగడి వెంకటరామిరెడ్డి ఎంపీడీవోను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీడీవో తెలిపారు.

గోతిలో పడి పశువు మృతి


మృతి చెందిన పశువు

హుకుంపేట: కేబుల్ కోసం తవ్విన గోతిలో పడి పశువు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని బారపల్లి పంచాయతీ కేంద్రంలో బీఎస్‌ఎన్‌ఎల్ టవర్ కేబుల్ నిర్మాణ పనుల్లో భాగంగా తవ్విన గోతిలో సోమవారం ప్రమాదవశత్తు రెండు పశువులు పడిపోయాయి. స్థానికులు గుర్తించి పశువులను కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే ఒక పశువును కష్టపడి బయటకు తీసి ప్రాణాలు కాపాడినప్పటికీ మరో పశువు ఊపిరాడక మృతి చెందింది. ప్రమాదానికి పనులు చేస్తున్న కాంట్రాక్టు నిర్లక్ష్యమేనని, నష్ట పరిహారం చెల్లించాలని గ్రామస్తులు కోరారు.

నేడు గ్రామాల్లో జగనన్న సురక్ష

ఎటపాక: గొరిదేవిపేట, గొమ్ముకొత్తగూడెం గ్రామ సచివాలయాల్లో రెవెన్యూ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నట్టు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

యలమంచిలి : లైనుకొత్తూరు గ్రామంలో స్త్రీశక్తి భవనం వద్ద ఎంపీపీ బోదెపు గోవింద్ మొక్కలను నాటారు. ప్రభుత్వం గ్రామైక్య సంఘాలకు రాయితీపై అందిస్తున్న కొబ్బరి మొక్కలను ఆయన ద్వారా మహిళలకు అందజేశారు. గ్రామ పరిసరాల్లో ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మొక్కలు అందిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు.

ఈ క్రాప్ నమోదు చేయించుకోండి

నక్కపల్లి : రైతులంతా ఈ క్రాప్ నమోదు చేయించుకుని ప్రభుత్వ పథకాలు పొందాలని తహసీల్దార్ అంబేద్కర్, వ్యవసాయాధికారి ఉమా ప్రసాద్ అన్నారు. ఆయన నక్కపల్లి వ్యవసాయశాఖ కార్యాలయంలో ఈక్రాప్‌పై సచివాలయ సిబ్బంది, ఆర్‌బీకే సిబ్బందికి అవగాహన కల్పించారు. గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, రుణాలు, రైతు భరోసా అందాలన్నా, పండించిన పంట ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నా ఈక్రాప్ నమోదు, ఈకేవైసి తప్పనిసరి అన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం


సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి. పక్కన ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ నూకరాజు నేతలు


బొంగరం గ్రామంలో గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ


లాగరాయిలో పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, నేతలు

- గ్రామాల్లో గడపకు గడపకు విశేష స్పందన
- ఎమ్మెల్యేలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మిలకు ఘన స్వాగతం
- ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ

కొయ్యూరు: పేదల జీవితాల్లో వెలుగులు నింపి, వారి ముఖాల్లో చిరునవ్వులు చూడడమే ప్రభుత్వ లక్ష్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రతీ పేదవాడు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. బాలరం సచివాలయం పరిధిలో బకులూరు, నెల్లిపూడి, అంకంపాలెంలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 275 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఆయా గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. జగనన్న పాలనలో ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిందన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇది వరకు ఎప్పుడు చూడని సంక్షేమాన్ని ఇప్పుడు చూస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. గడప గడపకు కార్యక్రమం ద్వారా అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేశామన్నారు. పలు సమస్యలను స్థానికులు తెలియజేయగా, ఎమ్మెల్యే తక్షణమే స్పందించి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ బడుగు రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, చింతపల్లి ఏఎంసీ చైర్ పర్సన్ రాజులమ్మ , వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలు, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, కన్వీనర్ బండి సుధాకర్, సర్పంచ్ పొట్టిక శ్రీను, సోమన్నదొర, ఎంపీటీసీ సభ్యురాలు మల్లేశ్వరి, నాయకులు గాడి సత్యనారాయణ, ప్రసాద్, బాబ్జీ, సావిత్రి, బుజ్జి, శేఖర్, గజ్జయ్యదొర తదితరులు పాల్గొన్నారు

మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఎమ్మెల్యే పాల్గుణ పర్యటన

పెదబయలు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు ఎంతో మేలు జరుగుతోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతం లింగేటి గ్రామ సచివాలయం పరిధి బొంగరం పంచాయతీ బొంగరం, నిట్టాపుట్టు, వేలంగరవు, పోతలగరవు, కుంటుమామిడి, చిత్రకాయపుట్టు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 295 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ప్రభుత్వం గడప గడపకు కార్యక్రమం ద్వారా మంజూరైన రూ.40లక్షల నిధులతో గ్రామాల్లో సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గిరిజన ప్రాంతాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం విశేష కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి, జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు కూడా బొంజుబాబు, సర్పంచ్ ఉడ్డు లక్ష్మీపతి, రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ ఉమా మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ ప్రసాద్, నాయకులు నాయుడు, వంతాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నదే

రాజవొమ్మంగి: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత మన సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిదేనని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని లాగరాయి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజల క్షేమాన్ని అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 450 గడపలను ఎమ్మెల్యే ధనలక్ష్మి సందర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరు, సమస్యలపై ఆరా తీశారు. ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అన్ని సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం జగనన్న ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యేగా నేను ప్రతి ఇంటికి వచ్చి మీ యోగక్షేమాలు తెలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

పలు సమస్యలను గ్రామస్తులు ప్రస్తావించారు. ఆమె స్పందించి త్వరితగతిన వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులై ఉన్న కొత్తగా గృహాల నమోదుకు పేర్లు సేకరించాలని అధికారులను సూచించారు. సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, సర్పంచ్ మిరియాల గణలక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, సవిరెల చంద్రుడు, మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కొంగర మురళీకృష్ణ, నాయకులు వెంకటరమణ, శాంతకుమారి, కుశరాజు, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, డీటీ సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఏఈ సురేష్‌కుమార్, ఏపీఓ సురేష్‌కుమార్, ఏఓ రమేష్‌నాయుడు, ఏపీఎం ఆదినారాయణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రైకార్ చైర్మన్ పరామర్శ


సన్యాసిరావును పరామర్శిస్తున్న ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు తదితరులు

కొయ్యూరు: అనారోగ్యంతో బాధపడుతున్న అంతాడ పంచాయతీ తాటిమానిపాలెంకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు సెగ్గే సన్యాసిరావును సోమవారం ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, ట్రైకార్ డైరెక్టర్ సుమర్ల సరస్వతి, ఎంపీటీసీ సభ్యుడు బి.అప్పారావు తదితరులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో పాడేరు టౌన్ మాజీ అధ్యక్షుడు సింహాచలం, నాయకులు ఉల్లి సూరిబాబు, నీలాపు సూరిబాబు, పోతురాజు తదితరులున్నారు.

ఎంఈవోగా తమ్మరావు బాధ్యతల స్వీకరణ


ఎంఈవో తమ్మరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉపాధ్యాయులు

మారేడుమిల్లి: మండల నూతన ఎంఈవోగా బి.తమ్మరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రంపచోడవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్నారు. ఆయనను ఇన్‌చార్జి ఎంఈవోగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.. ఈ సందర్భంగా ఎంఈవో తమ్మరావును ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.

రహదారుల అభివృద్ధికి కృషి


మొల్లేరులో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం

గంగవరం: మండలంలో రహదారుల అభివృద్ధికి తగిన కృషి చేస్తున్నామని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీ రత్నం అన్నారు. మొల్లేరు గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రావెల్ రోడ్డు పనులకు జెడ్పీటీసీ బేబీరత్నం శంకుస్థాపన చేశారు.ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ గంగవరం-యండపల్లి, కొమవరం- కుసుమరాయి రోడ్ల అభివృద్ధితో పాటు పలు గ్రామాలకు లింకు రహదారులు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు.

జెడ్పీటీసీ సభ్యురాలు బేబీ రత్నం జెడ్పీ నిధులతో మండలంలో గ్రావెల్ రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. వైస్ ఎంపీపీ రామతులసి, సర్పంచ్ కుంజం లక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఉప సర్పంచ్ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

సంతలో విస్తృత తనిఖీలు


సంతలో తనిఖీలు చేస్తున్న సీఐ రాంబాబు

వై.రామవరం: మండల కేంద్రంలోని వారపు సంతలో అడ్డతీగల సీఐ వై.రాంబాబు సోమవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సంతలో కాయగూరలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. వస్తువుల నాణ్యత, విక్రయిస్తున్న ధరలు తదితర అంశాలపై ఆరా తీశారు. నాసిరకం వస్తువులు విక్రయించొద్దని, ఎమ్మార్పీకి మించి అమ్మకాలు చేయవద్దని సూచించారు. వారపు సంతకు మండల లోతట్టు ప్రాంతం నుంచి వచ్చే వాహనాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం స్థానిక పోలీసుస్టేషన్‌ను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. విధి నిర్వహణలో అప్రమత్తతపై సిబ్బందికి సూచనలిచ్చారు. ఆయన వెంట ఎస్‌ఐ ఎం.సంతోష్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

అల్లూరి విగ్రహం ఏర్పాటుకు వినతి


అధికారులకు వినతిపత్రం ఇస్తున్న పడాల వీరభద్రారావు

కొయ్యూరు: జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కాకరపాడు జంక్షన్ నుంచి తొలగిస్తున్న అల్లూరి విగ్రహాన్ని అదే ప్రాంతంలో సురక్షితంగా ఉంచాలని కోరుతూ జాతీయ అల్లూరి యువజన సంఘం వ్యవస్థాపకులు పడాల వీరభద్రరావు సోమవారం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అసిస్టెంట్ దుమతి సత్యనారాయణకు వినతిని అందజేశారు. విగ్రహాన్ని జంక్షన్‌లో ఏర్పాటు చేయాలన్నారు. అల్లూరి విజ్ఞాన కేంద్రం కోసం స్థలం కేటాయింపునకు కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. దీనిపై పరిశీలనకు ఆయన అధికారులకు ఆదేశించారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బూర్గులయ్యా తదితరులున్నారు.

వైద్య శిబిరం ఏర్పాటుచేయాలి


జ్వరంతో బాధపడుతున్న గిరిజన మహిళ

అనంతగిరి: మండలంలోని పెదకోట పంచాయతీ మద్రేబు గ్రామంలోని వారం రోజులుగా గిరిజనులు జ్వరాలతో బాధపడుతున్నారు. కె.లింగన్న, కె.రవి, కె.అభి, అశోక్, చిన్ని, పలువురు గ్రామస్తులు జ్వరాలతో బాధపడుతున్నారు. వైద్యాధికారులు స్పందించి గ్రామంలోని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు. రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన కీర్తన, కవిత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో మద్రేబు నుంచి బోడ్డుగుమ్మి వరకు సుమారు 8 కిలోమీటర్లు డోలీమోతపై తీసుకువచ్చి, దేవరాపల్లి ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. కీర్తనకు డెంగ్యూ నిర్ధారణ కావడంతో చికిత్స పొందుతుంది. కవిత ఆరోగ్య పరిస్థితి మెరుపడింది. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

పాడి రైతులను ఆదుకోవాలి

వీఆర్ పురం: వరదల సమయంలో వెటర్నరీ మందులు తగినంత అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని యాదవ సంఘం మండల ప్రెసిడెంట్ మోడెం నరేష్‌యాదవ్ అన్నారు.సోమవారం రేఖపల్లిలో నిర్వహించిన వరద సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం వరదలకు తగిన విధంగా చర్యలు తీసుకోకపోవడంతో మూగజీవాలు మృత్యువాకు గురయ్యాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వారికి నష్టపరిహారం అందచేసి ఆదుకోవాలని కోరారు. అదే విధంగా ఈ ఏడాది వరదలకు తగిన విధంగా రక్షణ చర్యలు చేపట్టి పశువుల యజమానులను ఆదుకోవాలని కోరారు.

ఆశల సాగు

- విస్తారంగా చోడి పంట
- అనుకూలించిన వాతావరణం


దల్లాపల్లిలో చోడి పైరు

సాక్షి,పాడేరు: మన్యంలో ప్రధాన పంటల్లో ఒకటైన చోడి పంటను ఈ ఏడాది కూడా ఎక్కువ విస్తీర్ణంలో పండిస్తున్నారు. ఎటువంటి రసాయన ఎరువులు వినియోగించకుండా సేంద్రియ పద్ధతిలో పండించడంతో దేశీయ మార్కెట్‌లో మన్యంలో పండించే రాగులకు మంచి డిమాండ్ ఉంది. ధరలు కూడా బాగుండడంతో గిరిజన రైతులు ఏటా ఎక్కువ విస్తీర్ణంలో పండిస్తున్నారు. వాతావరణం కూడా అనుకూలించడంతో పంట దిగుబడి బాగుంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఆశాజనకంగా దిగుబడులు

ఏజెన్సీలోని గిరిజన రైతులు ప్రతి ఏడాది ఖరీఫ్‌లో చోడి(రాగులు)పంటను విస్తారంగా సాగుచేస్తారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా చోడిపంట నారుమడులు ఆశాజనకంగానే ఎదుగుతున్నాయి.విస్తారంగా కురుస్తున్న వర్షాలు చోడినారుకు ఎంతో మేలు చేస్తుంది. కొన్ని చోట్ల చోడినాట్లకు గిరిజన రైతులు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా ఆర్‌బీకే కేంద్రాల్లో చోడి విత్తనాలను 90శాతం సబ్సిడిపై ముందస్తుగానే పంపిణీ చేశారు.మెట్ట భూముల్లో చోడివిత్తనాలు జల్లిన నాటి నుంచి వాతావరణం కలిసిరావడంతో నారుమడులు ఆరోగ్యకరంగానే ఎదగడంతో గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 20వేల ఎకరాల మెట్ట, కొండపోడులో చోడినారు నాటే పరిస్థితులు ఉన్నాయి. గిరిజనులు చోడి పంటను సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తుండడంతో నాణ్యతలో మన్యం రాగులు నంబర్-1గా మార్కెట్‌లో నిలుస్తున్నాయి. ఈ ఏడాది దిగుబడి బాగుంటే గతేడాది కంటే మరింత లాభం పొందవచ్చని గిరిజన రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చిరుధాన్యాల సాగుతో లాభాలు


రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

వై.రామవరం: మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏఓ ఉషారాణి అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ ముత్యాల నూకరాజు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశ్యాన్ని వివరించారు. చిరుధాన్యాల పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాల పంట వేయడం వలన వచ్చే లాభాలు, వాటి ఉపయోగాలను వివరించారు. అనంతరం ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రతీ పంచాయతీ రైతులకు రాగి(చోళ్ళు) విత్తనాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచితంగా పంపిణీ చేశారు. నాయకులు కరణం కనకరాజు, పంపన సూరిబాబు, పల్లాల తమ్మిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరి నారుమడిలో యాజమాన్య పద్ధతులు కీలకం

యలమంచిలి : వరి నారుమడి తయారీలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం సేద్య విభాగ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రమణమూర్తి అన్నారు. సోమవారం ఆయన వ్యవసాయ తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, యలమంచిలి కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.బి.ఎం.శిరీష , యలమంచిలి ఏడీఏ రవిప్రకాష్, అనకాపల్లి అగ్రికల్చర్ ఆఫీసర్ పి.విజేతతో కలసి రామారాయుడు పాలెం, తురంగలపాలెం గ్రామాల్లో వరి నారుమడులను పరిశీలించారు. రైతులకు సూచనలిస్తూ వరి నారుమడుల్లో కలుపు నివారణకు 15 నుంచి 20 రోజుల తరువాత బిస్పైరీ బ్యాక్ సోడియం మందును 0.5ఎంఎల్ 1 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అలాగే 15-20 రోజులకు 19-19-19 ఫోలియార్ స్ప్రే 3-5 గ్రా.లు 1 లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని, చెరకులో మ్యూరేట్ ఆఫ్ పొటాషియం 25 కిలోలు, యూరియా 25 కేజీలు 1 ఎకరాకు రైతులు వేసుకోవాలని సూచించారు.

జగనన్న సురక్షతో మరింత మేలు


గిరిజనులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ కుమారి, జెడ్పీటీసీ రత్నం


వేటమామిడిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ రాఘవ, ఎంపీడీఓ బాపన్నదొర


పిడతమామిడిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

హుకుంపేట: జిల్లా వ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు మరింత మేలు చేస్తోందన్నారు. హుకుంపేట మండలంలోని పట్టం, పాతకోట సచివాలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎండీడీవో వెంకటరావు, ఈవోపీఆర్డీ అశోక్, సర్పంచ్‌లు లక్ష్మి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో 1234మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

చింతపల్లిరూరల్: మండలంలోని లంబసింగి, తాజంగిలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసీల్దార్ లచ్చాపాత్రుడు, సర్పంచ్‌లు శాంతికుమారి, మహేశ్వరి, ఏపీవో కొండబాబు తదితరులు పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని సంకాడ, పెదవలసలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు శివరత్నం, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేవుడు, సర్పంచ్‌లు వంశీకృష్ణ, నాగులమ్మ, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. 375 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేశారు.

కొయ్యూరు: శరభన్నపాలెంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, నేను సైతం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు కె.శివప్రసాద్, తహసీలోద్దార్ తిరుమలరావు, ట్రైకార్ డైరెక్టర్ సువర్ల సరస్వతి, బూత్ కన్వీనర్ పొట్టిక పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని వేటమామిడిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, ఎంపీఈవో బాపన్నదొర, జేసీఎస్ కన్వీనర్ మోహన్, సర్పంచ్ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: ములకనపల్లిలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.శ్రీధర్, ఎంపీడీవో రత్నకుమారి, ఈవోపీఆర్డీ వెంకటేష్, కన్వీనర్ల మండల ఇన్‌చార్జి సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, సర్పంచ్‌లు జయ, మారయ్య, ఎంపీటీసీ రమాదేవీ తదితరులు పాల్గొన్నారు. 435 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేశారు.

గంగవరం: పిడతమామిడిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీటీసీ కనకలక్ష్మి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసులు , సర్పంచ్‌లు మరిడమ్మ, పార్వతి, లక్ష్మి, ఈఓపీఆర్డీ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు. 850 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు.

రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, తహసీల్దార్ వై.వి.సుబ్రహ్మణ్యాచారి, సర్పంచ్‌లు కాంతం, చంద్రుడు తదితరులు పాల్గొన్నారు. గ్రామ వలంటీర్లపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వంచంగిలో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేవీపట్నం: డి.ఎస్.పాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కుంజం మురళీ, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో కె.రత్నకుమారి, ఎంపీటీసీలు బాపన్నమ్మ, సర్పంచ్‌లు బుచ్చన్నదొర, పోసిరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. 220 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.